7)ముఖారి

ప॥ పులుగు చెప్పెడి నదె పొంచి మాగురుడు నీకు । తలచుకో నేడు నీవు దాచినర్థము ॥

చ॥ యిలమీద తమసొమ్ము లెవ్వరివద్ద నుండినా । తలపడి కొలుపిడి తగిలినట్టు ।
తొలుత పంచేంద్రియపుదొంగలవద్ద నున్నాడ । వెలయ నీసొమ్మనుచు విడిపించుకొనవే ॥

చ॥ చేరి తమవూరివారి చెఱవట్టుకొని పోతే । కోరి కుయివోయి తెచ్చుకొన్నట్టు ।
వూరక నీకుక్షిలోనవున్ననన్ను నీమాయ । వీరాన జెఱపట్టెను విడిపించుకొనవే ॥

చ॥ బడిదప్పి తిరిగేటిపడచుల తమవారు । తడయక తెచ్చుక ఆదరించినట్టు ।
వెడబుద్ధి దిరిగేను వెఱ్ఱిని శ్రీవేకటేశ । విడువక అజ్ఞానినన్ను విడిపించుకొనవే ॥